మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం | 18 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## శాసనమండలి ఛైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి ఏప్రియల్ 17(మనం న్యూస్):** రైతులందరూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌లు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్,నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జినివిద్యాసాగర్ రావు, నరేందర్ రావు, మహిళ అధ్యక్షురాలు సుమతి రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్,పూల యాదయ్య, బాదేపల్లి నిరంజన్ గౌడ్, తహసీల్దార్ విశాలక్ష్మీ, ఎంపీడీవో రాజు, ఆర్ఐ యాదయ్య, సీఈవో రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాగర్‌లో పర్యటించిన కెఆర్ఎంబి బృందం



**నాగార్జునసాగర్ ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన నెలకొన్న జలవివాదం అన్నది చాలా చిన్న విషయమని ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయం పాటించి సమస్య పరిష్కార దిశలో కృషి చేయాల్సిన అవసరం ఉందని కే ఆర్ ఎం బి బృందం ఛైర్మన్ శివ నందన్ అన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలు సంబంధిత అధికారులు స్నేహపూర్వకమైన పరిస్థితులలో సమావేశమై సమస్యను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. కేటాయించిన దానికంటే నీటిని ఎక్కువ వినియోగించుకున్నారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తగదు అన్నారు. రెండు రాష్ట్రాల అధికారులు ఈ విషయంలో నిజాయితీతో వ్యవహరించాలని అన్నారు. ప్రతి సంవత్సరం కూడా కిష్టానది జిల్లా నీటి వినియోగం విషయంలో ఇదే సమస్య తలెత్తడం ఇరువు రాష్ట్రాలకు అంత మంచిది కాదు అన్నారు. ఈ విషయంలో ఇరు రాష్ట్రాలు సంబంధిత అధికారులు స్నేహపూరితమైన సమావేశం నిర్వహించుకొని సమస్యను పరిష్కరించు కోవడం ఉత్తమైనదిగా భావిస్తున్నామన్నారు. సమస్య పరిష్కార దిశలో లేకుంటే తామే ఇరు రాష్ట్రాల వారిని సమావేశపరిచి సమస్య పరిష్కార దిశలో వివాదాలు లేకుండా ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఇంజనీర్లు కె ఆర్ ఎం బి బృందం పాల్గొన్నారు

# రాజకీయ నాయకుడిని కాదు.... ప్రజా సేవకుడిని........

## – టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య
## – హాత్ సే హాత్ జోడోకు విశేష స్పందన
## – మంగళ హారతులతో బీర్ల ఐలయ్యకు మహిళల దీవెనలు



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరి పల్లి లో నిర్వహించిన హాత్ సే హాత్ జోడుయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి బుడిగ జంగాల కాలనీ, యాదగిరిపల్లి ఎస్సీ కాలనీ, యాదగిరి పల్లిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. హాత్ సే హాత్ కార్యక్రమానికి మహిళ నుండి విశేష స్పందన లభించింది. బీర్ల ఐలయ్యకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ టిఆర్ఎస్ ,బిజెపి చేసిన మోసాలను ప్రజలకు తెలుపుతున్నామని .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, రాహుల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా ఆలేరు నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టినమని తెలిపారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. దళితులకు సీఎం, మూడెకరాల భూమి ఇస్తామని, 10 లక్షల దళిత బంధు పేరుతో కేసీఆర్ మోసం చేశారని ,ఇంటికో ఉద్యోగం పేరుతో దగా చేసి నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. ,దరణి పేరుతో రైతుల భూములను దోచుకున్నారని ఆరోపించారు.పేదలకు డబుల్ బెడ్ రూమ్ 5లో...

# యువకుడిని హత్య చేసిన కేసులో 9 మంది నిందితులు అరెస్ట్

## – కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ అపూర్వరావు



**నల్లగొండ, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి) :** మృతుడు ఇరిగి నవీన్ గత నాలుగు సంవత్సరాల నుండి వారి గ్రామానికి చెందిన మైనర్ అమ్మాయిని ప్రేమిస్తు తన వెంట పడుతూ వేధింపులకు గురి చేస్తుండగా ఇట్టి విషయం తెలిసి అమ్మాయి వరుసకు తమ్ముడు అయిన మణిదీప్ మృతుడు నవీన్ ను మందలించడం జరిగింది. తరువాత సదరు అమ్మాయి కూడా మృతుడిని తన వెంట పడవద్దు అని తనను మరిచిపోమని చెప్పడం జరిగింది. దాంతో మృతుడు నవీన్ మనస్థాపం చెంది తేదీ: 20-03-2023 రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడం జరిగింది. తరువాత మృతుడు మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఆరోగ్యం కుదుట కుదుటపడిన తర్వాత కూడా మరల సదరు అమ్మాయి ఇంటి చుట్టూ తిరుగుతుండగా అమ్మాయి తమ్ముడు మణిదీప్ మరియు అతని స్నేహితుడు శివప్రసాద్ కలిసి మృతుడిని అమ్మాయి చుట్టూ తిరిగితే చంపుతామని బెదిరించడం జరిగింది. ఇట్టి విషయాన్ని మృతుడు తన స్నేహితుడైన ఈట అనిల్ కుమార్ కు తెలిపి అతని సహాయం కోరడం జరిగింది. ఇట్టి విషయంలో తేదీ: 09-04-2023 రోజున మధ్యాహ్నం 3 గంటల సమయంలో మృతుడు నవీను తన స్నేహితుడు అనిల్ కలిసి నేరస్థులు అయిన శివప్రసాద్ మరియు మణిదీప్ లను గుంటిపల్లి గ్రామంలోని తిరుమల్ ఇంటి వద్దకు మాట్లాడుకోవడానికి రమ్మని పిలువగా సదరు మణిదీప్ మరియు శివప్రసాద్ లు మిగతా నేరస్థులకు ఇట్టి విషయాన్ని తెలిపి వారిని అన్నారం గ్రామంలోని బస్ స్టాప్ వద్దకు పిలిచి అందరూ కలిసి నవీన్ ను చంపాలని పథకం పన్ని, కర్రలు మరియు కత్తి తీసుకుని సుమారు మధ్యాహ్నం 3:30 సమయంలో శివ ప్రసాద్ మృతుడికి ఫోన్ చేసి తను ఎక్కడ ఉన్నాడో తెలుసుకొని అందరూ నేరస్తులు కలిసి మధ్యాహ్నం 3:40 గంటల సమయంలో మూడు మోటార్ సైకిల్ లపై గుంటుపల్లి లోని తిరుమల్ ఇంటి దగ్గరకు వెళ్ళగా మృతుడు నవీన్ తన స్నేహితులైన అనిల్ మరియు తిరుమల తో కలిసి బీరు తాగుతూ ఉండడం గమనించి నవీన్, అనిల్ లను అందరూ కలిసి చుట్టుముట్టి కర్రలతో దాడి చేయగా అనిల్ కు దెబ్బలు తగిలినవి, వెంటనే నవీన్ వారి నుండి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించగా నేరస్తులందరూ అతనిని వెంటాడి కర్రలతో కొట్టినారు, రామలింగం తన వెంట తెచ్చుకున్న కత్తితో మృతుడు నవీన్ ను 11 సార్లు పొడవగా అనిల్ అక్కడికక్కడే చనిపోయినాడు. తరువాత నేరస్థులందరూ వారు తెచ్చుకున్న మూడు ద్విచక్ర వాహనాలపై అక్కడి నుండి పారిపోయినారు, మార్గమధ్యంలో కత్తిని ముళ్ళ పొదలలో పడవేసినారు. తరువాత నేరస్థులందరు గుంటూరుకు పారిపోయి ఆ రోజు నుండి అక్కడే తలదాచుకున్నారు. వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో ఈరోజు డబ్బుల కోసం మరియు దుస్తుల కోసం ఇంటికి రాగా నిడమనూరు ఎస్ఐ గారు మరియు త్రిపురారం ఎస్ఐ గారు వారి సిబ్బందితో కలిసి నేరస్థులను పట్టుకొని మిర్యాలగూడ డీఎస్పీ గారి ముందు హాజరు పరచినారు. డీఎస్పీ వారిని విచారించగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. ఇట్టి తొమ్మిది మంది నేరస్థులలో ఇద్దరు బాల నేరస్థులు కలరు. వీరిని ఈరోజు రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుంది.

**నిందితుల పేర్లు:**

1) రామలింగం, వయస్సు 28 సంవత్సరాలు, (రెసిడెన్స్ ఆఫ్) సత్యనారాయణపురం (వి), త్రిపురారం మండలం. 2) రాజు, వయస్సు. 23 సంవత్సరాలు, (రెసిడెన్స్ ఆఫ్) జి. అన్నారం గ్రామం త్రిపురారం మండలం. 3) శివ ప్రసాద్, వయస్సు 19 సంవత్సరాలు, 5లో...

# గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

## – బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి

**బీబీనగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** : గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో శక్తి కేంద్రం కోఆర్డినేటర్ పోట్టోల్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శక్తి కేంద్రం విస్తారక్ గూడూరు నారాయణ రెడ్డి హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. బీజేపీ అవలంభిస్తున్న విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా బూత్ స్థాయిలో పని విభజన చేసుకుని ప్రజల్లోకి వెళ్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులను అభినందనలు తెలియజేస్తూ, పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి , గూడూరు నరోత్తమ్ రెడ్డి, దొంతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి , సతీష్ నాయక్ , భాజపా నాయకులు



రక్షని కృష్ణ , అంబటి చంద్రయ్య, మేకల ఆంజనేయులు , బుయ్య సంతోష్ గౌడ్ , బండారి వెంకట్ స్వామి , సిద్దగోని శ్రీకాంత్ , పాములపర్తి కృష్ణ చారీ , కొమ్ము మల్లేష్ , మూర్తిగాళ్ల రమేష్ , రక్తాన్ని మల్లేష్ , కొర్ని చంద్రయ్య, పొట్ట కృష్ణ , అంబటి రాజయ్య, న్యాలపట్ల పాండు, కొర్ని పాండు , అంబటి జంగయ్య , బండారి శ్రీనివాస్ , మేకల మల్లేష్ , అంబటి నగేష్ , తోరపునూరి రవి , సిద్దగోని పాండు , సిద్దగోని యాదగిరి , దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మధు యాదవ్ , గొలనుకొండ పురుషోత్తమ్ , రవితేజ , పూర్ణ పాల్గొన్నారు.

# నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

**చిట్యాల, ఏప్రిల్ 17(మనం న్యూస్):** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్రం మలిదశ ఉద్యమకారుడు గుండెబోయిన పర్వతాలు వయసు 60 సంవత్సరాలు పక్షవాతం అనారోగ్యంతో మరణించినారు వారి పారదీహ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నకరికల్ మాజీ సభ్యులు ఉద్దీపన చైర్మన్ శ్రీ వేముల వీరేశం గారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కరణ నిమిత్తము 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసినారు వారి వెంట చిట్యాల మాజీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాటా వెంకటేశం గారు ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి ఏర్పుల పరమేష్ ఉపసర్పంచ్ ఆవుల రమేష్ మాజీ ఉపసర్పంచ్ సోమయ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల సుందర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు. వెలిమినేడు గ్రామంలో దేశ బోయిన మల్లమ్మ వయసు 70 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు వారి ప్రార్థిహ దేహానికి పూలమాలు నివాళులు అర్పించిన నకిరేకల్



మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మన్ గారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు వారి వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాటం సత్య0 దేశ బోయిన మల్లేష్ అంశాల సత్యనారాయణ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## – రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**భువనగిరి, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** : యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి. శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో యాసంగి 2022-23 ధాన్యం కొనుగోళ్ళ కోసం ఏర్పాట్లపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ బుధవారం నుండి రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఈ యాసంగిలో 2 లక్షల 90 వేల 908 ఎకరాలలో వరి సాగు చేయడం జరిగిందని, 6 లక్షల 9 వేల 972 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అంచనాగా ఉందని, ఇందులో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావచ్చని అంచనా ఉందని అన్నారు. జిల్లాలో 317 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్ళు పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టెంట్ సౌకర్యం, మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, తూకం, తేమ శాతం కొలిచే యంత్రాలు, గన్ని బ్యాగులతో సిద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల నుండి వరి



ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించేలా రవాణా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయంతో కొనుగోళ్లు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి. భూపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లై డి.ఎం. గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సహకార అధికారి పరిమళాదేవి, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ సెక్రటరీ పసునూరి నాగభూషణం, కోశాధికారి వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో దొంగతనం

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** : నాగార్జునసాగర్ హిల్ కాలనీ హైవే రోడ్డుపై ఉన్నటువంటి అయ్యప్ప ఆలయంలో దొంగతనం జరిగింది. సీసీ కెమెరా సహాయంతో దొంగతనం ఉదయం 12.55 నిమిషములకు జరిగినట్లుగా ధ్రువీకరించారు. దొంగతనంకు సంబంధించి ఎటువంటి వివరాలు తెలియపరచలేదు. క్లూస్ టీం సహాయంతో దొంగలను వెతికే పనిలో ఉన్న పోలీసులు ఉన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

## – జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి

**భువనగిరి, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** : ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించా లని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రంలో ఆయన ప్రజల నుండి 38 ఫిర్యాదులను



స్వీకరించారు. వీటిలో రెవిన్యూ శాఖ 27, పంచాయితీ శాఖ 3, నీటిపారుదల శాఖ 3, సహకార శాఖ, అటవీశాఖ, మత్స్యశాఖ, పోలీసు శాఖ, పశు సంవర్ధకశాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణలో కలెక్టరేటు పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరాచారి, కలెక్టరేటు సూపరింటెండెంట్ నాగలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఆసరాగా కళ్యాణ లక్ష్మి

## – సర్పంచ్ సామ తిర్మల్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 17 (మనం న్యూస్):** మొరిపిరాల గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నగూడెం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరు అయిన



చెక్కులను లబ్ధిదారులు అయిన బెజ్జరబోయిన యాకమ్మ, బెజ్జరబోయిన పద్మల చెక్కులను సోమవారం గ్రామ సర్పంచ్ సామ తిర్మల్ రెడ్డి, ఆర్ ఐ చిప్పలపల్లి యాదగిరి అందించటం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెజ్జరబోయిన మహేష్, వి ఆర్ ఎస్ వి పార్టీ యువజన నాయకులు ఇంద్రపెల్లి మహేష్, బెజ్జరబోయిన బాలమల్లయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు దుస్తుల పంపిణి

**కేతేపల్లి, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** కేతేపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లింలకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్



కొప్పుల ప్రదీప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.....సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన తెలిపారు.వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కింది అని ఆయన అన్నారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుంటే నే అది మంచి సమాజం అవుతదని నమ్మిన నేత కేసీఆర్ అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను అమలుపరుస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి. జెడ్పిటిసి బొప్పని సురేష్ స్వర్ణలత,ఎంపీపీ శేఖర్ గారు,కేతేపల్లి మండల అధ్యక్షులు కార్యదర్శి మారం వెంకట్ రెడ్డి,చిముట వెంకన్న, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ రషీద్ మరియు మైనారిటీ నాయకులు సయ్యద్ ఇబ్రహీం,ఫరీద్, యూసుఫ్,ఆంజత్, అలీం,జానిమియ,మండల నాయకులు చేతన్,సత్యనారాయణ,సతీష్ చల్ల కృష్ణ రెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు ,అధికారులు ఎంపిడిఓ,తహసీల్దార్,ఆర్ఐ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చింతలపాలెం, ఏప్రిల్ 17 (మనం న్యూస్)** : చింతలపాలెం మండలం పాత రేబల్లె గ్రామం తేదీ 17 . 04 . 2023 రోజు ఉదయం రేబల్లె గ్రామానికి చెందిన వీఆర్ఏ మట్టయ్య , పాత రేబల్లె లోని కృష్ణా నది రేవు వెంట తన గేదెలను వెతుకు చుండగా , ఒక గుర్తు తెలియని సుమారు 30 నుండి 40 సంవత్సరాల వయస్సు గల మగ మనిషి , తెల్ల తుమ్మ చెట్టుకు తన ప్యాంటు తో ఉరివేసుకొని



చనిపోయి ఉన్నాడు . అతని ముఖము గుర్తుపట్టలేకుండా కుళ్ళిపోయి ఉన్నది . ఇట్టి సంఘటన జరిగి 5 నుండి 7 రోజులు అయి ఉండవచ్చు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు చింతలపాలెం ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపినారు . సదరువ్యక్తి పసుపు రంగు ఫుల్ డ్రాయరు ధరించి ఉన్నాడు . చొక్కాలేదు .

## బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమానికి విరాళం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** ఆత్మకూరు మండల కేంద్రంలో త్వరలో నిర్వహించనున్న బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమానికి ఎస్ వి మార్బుల్, గ్రానైట్ ప్రొప్రైటర్ సామ వెంకట్ రెడ్డి తమ విరాళంగా 50,116 రూపాయలను స్థానిక గ్రామ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ చేతులకు సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపన ఉత్సవ కార్యక్రమానికి సహకరించిన సామ వెంకట్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు బొడ్రాయి ఆది పరాశక్తి దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు తుమ్మల నర్సి రెడ్డి, మరియు మాజీ వార్డు మెంబర్ పాశం అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లిని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే



**చిట్యాల, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** నార్కట్ పల్లి పట్టణంలో సకల సౌకర్యాలు కల్పించి మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలో 5వ వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు త్వరలో పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామన్నారు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.

## చంద్రయ్యపై అధికారులు చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 17 (మనం న్యూస్):** మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పక్కన వనం చెంద్రయ్య ఊర పందులను పెంచుతున్నాడు. గత నెల రోజుల క్రితం విద్యాలయం పక్కన వాటిని తెచ్చి వదిలేశాడని, అంతే కాకుండా ఆ పందులకు చికెన్ సెంటర్ల వ్యర్థాలు, అలాగే హాస్టళ్లలో మిగిలిన అన్నం, మురిగిపోయిన వ్యర్థ పదార్థాలను తీసుకొచ్చి వాటికి ఆహారంగా వెదజల్లుతున్నడని అక్కడ దుర్వాసనకు స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పాడయ్యే అవకాశం ఉన్నదని అక్కడి స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్వో, ఎండిఓ మరియు ఎస్సులు వచ్చి చంద్రయ్య పై చర్యలు తీసుకొని అక్కడ నుండి పందులను తరలించాలని శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేశం కోరారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం




**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 17 (మనం న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో వేముల రవి కి చెందిన పూరి గుడిసె సోమవారం షాట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయింది. అతనిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జవహర్ బాల్ మంచ్ జిల్లా చీఫ్‌కో ఆర్డినేటర్‌గా తాళ్లపల్లి శ్రీలతగౌడ్



**భువనగిరి, ఏప్రిల్ 17 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా జవహర్ బాల్ మంచ్ చీఫ్ కో ఆర్డినేటర్ గా భువనగిరి పట్టణంకు చెందిన తాళ్లపల్లి శ్రీలత గౌడ్ ను నియమించి జాతీయ చైర్మన్ డాక్టర్ జీవి హరి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్లమెంట్ సభ్యులు కోమట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, రిషికేష్, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఆత్మకూర్(ఎస్), ఏప్రిల్17(మనం న్యూస్):** ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలో పాతర్లపహాడ్, ఇస్తాలపురం, తుమ్మలపెన్‌పహాడ్, బొప్పారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యానారాయణరెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, తూడి నర్సింహారావు, ఏపీఎం మంజుల, సీసీలు నగేష్, చందునాయక్, సర్పంచ్‌లు లావణ్య, మల్లయ్య, ఎల్లాచారి, ఎల్లయ్య, పీటీసీలు ఇందిర, ఉపేందర్, మల్లయ్య, లక్ష్మణరావు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ ఎంతో మేలు

**తిరుమలగిరి ఏప్రిల్ 17 మనం న్యూస్:** పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ, షాధీ ముబారక్ ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సహాయం అందే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఇంటికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రిని చూస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులకు రైతుబంధు, బీమాలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, ఐకేపి కేంద్రాల ద్వారా రై తుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు 2060 అందిస్తున్నారన్నారు. అనంతరం పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో, తాటిపాముల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్



చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, ఎంపిపి నెమరుగొమ్ముల శ్రీలత, స్థానిక సర్పంచ్ ఎర్ర శోభ, జడ్పీటిసి అంజలి, పిఎస్‌సిఎస్ చైర్మన్ పాలెపు చంద్ర శేఖర్, నాయకులు అంజయ్య, ఉపేందర్, ప్రవీణ్, మల్లయ్య, సిబ్బంది సిఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక అవార్డును పొందిన ఏపూర్






**సూర్యాపేట ఏప్రిల్ 17 మనం ప్రతినిధి:** జాతీయ స్థాయిలో మహిళ స్నేహపూర్వక పంచాయితీ అవార్డును అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, ఆత్మకూర్ ఎస్ మండలంలోని ఏపూర్ గ్రామ సర్పంచ్ సానుబోయిన రజిత సోమవారం డీల్లీలోని విజ్ఞాన్ భవన్ నందు రాష్ట్ర పతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ వెబెక్స్ ద్వారా అవార్డు ప్రధానోత్సవాన్ని జిల్లా అధికారులతో కలిసి తిలకించారు. కలెక్టర్ అధనపు కలెక్టర్, సర్పంచ్‌లకు శుభకాంక్షలు తెలిపారు. ఈ గ్రామాన్ని విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దత్తత తీసుకుని పలు రంగాలలో అభివృద్ధి చేసి జాతీయ అవార్డు వచ్చేందుకు కృషి చేశారని, అలాగే ఇందుకు కారణమైన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఎన్ యాదయ్య, పాల్గొన్నారు.

**జేపిఎస్ నిరవధిక సమ్మె**

జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు(జేపిఎస్) రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 4 సంవత్సరాల గడువు పూర్తి అయినప్పటికి, వారిని రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఎలాంటి ఆర్డర్స్ ఇవ్వనందున తెలంగాణ పంచాయితీ సెక్రెటరీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ నెల 28 నుండి నిరవధిక సమ్మెను నిర్వహించనున్నట్లు టిపిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ ఎస్ వెంకట్రావుకు సమ్మెనోటిసును అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..... గడిచిన 4 ఏండ్ల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ జేపిఎస్‌లను ప్రమోట్ చేసి రెగ్యులర్ చేయాలని, కార్యద ర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించాలని, మరణించిన జేపిఎస్‌లకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ జేపిఎస్‌లకు ప్రమోషన్ ఇవ్వాలని, 317 జీఓ వలన నష్టపోయిన జేపిఎస్‌లకు పరస్పర బదిలీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి అశోక్ కూమార్, స్వామి, బక్కయ్య, సతీష్, సౌరిక, నరసింహ, సొందు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి

**తిరుమలగిరి ఏప్రిల్ 17 మనం న్యూస్:** మండల పరిధిలోని బండ్లపెల్లి గ్రామంలో రెండవ విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులని, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలను పంపిణి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు సోమలక్ష్మీ, ఎంపిటిసి దరావత్ జమ్మిలాల్, సిహెచ్ఓ బిచ్చునాయక్, డాక్టర్ సమంతరాణి, రామచంద్రు, లలిత, పంచాయితీ కర్యాదర్శి గొగుల నాగరాజు, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 17 మనం న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం పట్టణం లోని సిగ్మా ఆసుపత్రిలో అగ్నిమాపక అధికారి సిహెచ్ శ్రీనివాస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినపుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్‌చేయాలని, ఫైర్ అలారాన్ని అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి నుండి బయటకు వెళ్లే మార్గాలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని, ఫైర్ ఇవాక్యూయేషన్ డ్రిల్‌ను ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ప్రాక్టిస్ చేయాలని, ఏదైన అగ్ని ప్రమాదం సంభవించినపుడు వెంటనే 101ను ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదగిరి, జానయ్య, కృష్ణ, ప్రవీణ్, ప్రభాకర్, సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**ఆత్మకూర్(ఎస్) ఏప్రిల్17(మనం న్యూస్):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగ్రనీటిఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీపీ మల్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగాపాల్గొని మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం లేదంటూ ప్రజాప్రతినిధులను ఆగౌరవ పరుస్తున్నారని ఇస్తాలపురం సర్పంచ్ తూడి లావణ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నెమ్మికల్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో గ్యాస్ అయిపోవడం ద్వారా పిల్లలకు భోజనాన్ని అందించలేదంటూ ప్రజాప్రతినిదుల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్ట్ ఆఫీసులో వేలముద్ర వేసిన కానీ డబ్బులు రావడం లేదంటూ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆనంతరం ఆయన శాఖల అధికారులు వారి నివేధికలను చదివి వినిపించారు. సచివాలయానికి డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ పేరును నామకరణం చేసినందుకు హైదరాబాద్ నడిబొడ్డున 125




అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి జగదీష్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూరుకు జాతీయ అవార్డు లభించినందుకు మంత్రి జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపుతూ సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేరుళ్ల వెంకన్న, ఎంపీడీవో మన్సూర్‌నాయక్, తహసిల్దార్ పుష్ప, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుంగతుర్తి ఎస్ఐ డానియేల్ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, ఏప్రిల్17 (మనం న్యూస్):** తుంగతుర్తి మండల సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ) డానియల్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేకట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తడకమల్ల రవికుమార్, కండె అంయ్య, బొంకురి సురేష్, కొండగడుపుల సతీష్,తడకమల్ల నరేష్, కొండగడుపుల శ్రీకాంత్, కొండగడుపుల వెంకటేష్, తడకమల్ల మల్లిఖార్జున్, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**పెన్‌పహాడ్, ఏప్రిల్17(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యంమని ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో నారాయణగూడెం, ఏపీఎసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారుల వద్ద మోసం పోకుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర ఇస్తుందన్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందములు, బిఆర్ఎస్ మండల



అధ్యక్షుడు దొంగరి యుగేందర్, తహసిల్దార్ శేషగిరిరావు, ఆర్ఐ స్వప్న, పొదిలా నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, సీఈఓ ఆలకుంట్ల సైదులు, మామిడి శ్రీనివాస్, షేక్ జానిమియా, నారాయణరెడ్డి, నాగార్జున, లక్ష్మారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగారెడ్డిపాలెం సంఘబంధం నూతన కమిటీ ఎన్నిక

**పెన్‌పహాడ్, ఏప్రిల్17(మనం న్యూస్):** మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన మహిళా పొదుపు సంఘాల సంఘబంధం నూతన కమిటీని సీసీ సైదులు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షురాలుగా రాయి శైలజ, ఉపాధ్యక్షురాలుగా కంచర్ల లలిత, కార్యదర్శిగా రైతు శాంతమ్మ, కోశాధికారిగా గుణగంటి చంద్రకళ, సంయుక్త కార్యదర్శిగా దాసరి ఉమ ఎన్నికైరు. ఈసందర్బంగా సీసీ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం39 పొదుపు సంఘాలు ఉన్నాయని అందులో 24పొదుపు సంఘాల లీడర్లు, ఉపలిడర్లు హాజరు కావడంతో కోరం పూర్తయిందని తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షురాలిగా శైలజ మాట్లాడుతూ పొదుపు సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మహిళలు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్17 (మనం న్యూస్):** రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్ద ధ్యేయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు అన్నారు. సోమవారం అడివెంల గ్రామంలో ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ పెరువాళ్ల పద్మవెంకటయ్య, చిర్రబోయిన వెంకన్న, సీఈవో రామస్వామి, ఉపసర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు గాయపడిన రాంరెడ్డిని పరామర్శించిన శశిధర్‌రెడ్డి

**నడిగూడెం, ఏప్రిల్17(మనం న్యూస్):** మండల పరిధిలోని కరివిరాల మాజీ సర్పంచ్ రానబోతు నర్సమ్మ భర్త రణబోతు రాంరెడ్డి ప్రమాదవశాత్తు కాలు ప్యాక్చర్ కావడంతో విషయం తెలుసుకున్న కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి కన్మంతరెడడ్డి శశిధర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో నడిగూడెం మండల కరివిరాల రైతులు సమన్వయ కమిటీ అధ్యక్షులు రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, కరివిరాల చెన్నకేశవ, ఆలయ మాజీ ఛైర్మన్ రాణబోతు ఆనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కాసాని వెంకన్న, ఆనంతగిరి జడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు జడ్పీటీసీ బులిశెట్టి శిరీషనాగేంద్రబాబు, నాయకులు గుండు విజయరామరావు, కొండ ఉపేందర్, శేషన్న, యువసేన



అధ్యక్షులు దున్న ప్రవీణ్‌కుమార్, తిప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్17(మనం న్యూస్):** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌లు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ పారెల్లి సురేష్, సీహెచ్‌వో చరణ్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు దశరధరామరావు, విద్యాకమిటీ ఛైర్మన్ తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు, వార్డు సభ్యులు సందీప్‌రెడ్డి, జీడి సుందర్, జీడి మహేష్, డాక్టర్ మణిరత్నం, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.





# ఉయ్యాలవాడ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్17(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల గ్రామం ఉయ్యాలవాడ కాంగ్రెస్‌పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా వారికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ది పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, బందెల నరేష్, ఇరుగు వేణు, బుషిపాక వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులుబోడ లింగయ్య, మిరియాల లక్ష్మయ్య, మిర్యాల సైదులు, సాగర్ల నాగరాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్‌విందును అందజేసిన జడ్పీటీసీ దావుల

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్17 (మనం న్యూస్):** తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా అర్వపల్లి మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్వపల్లి ఎస్ఐ అంజిరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్బంగా ప్రార్ధనాలు చేసి ఇఫ్తార్‌ను విందును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, మైనార్టీ కోఆప్షన్ మెంబర్ హమీద్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, నాయకులు మామిడాల రాజలింగం, బైరబోయిన పెద్దయ్య, దావుల లింగయ్య, పులిచర్ల ప్రభు, పులిచర్ల కృష్ణమూర్తి, దాసరి ఉషయ్య, పులిచెర్ల యాదగిరి, ముస్లిం నాయకులు ఎండీ నజీర్, ఎండీ జహంగీర్, ఎస్‌డి యాకూబ్, ఎండీ అమిన్, జమాల్, సలీమ్, గని తదితరులు పాల్గొన్నారు.



# యాదవులు ఆర్థికంగా ఎదిగేందుకే గొర్రెల పంపిణీ పథకం

## – మున్సిపాలిటీల్లో కూడా గొర్రెల పంపిణీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
## – యాదవ సొసైటిలను పునరుద్దరించుకోవాలి : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,ఏప్రిల్17,మనంన్యూస్:** యాదవ కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టి అర్హులైన యాదవులందరికి గొర్రెలను అందిస్తుంద ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ పరిధిలో 2వ విడత గొర్రెల పంపిణీ పథకంపై సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, గొర్రెల పెంపకందారుల సంఘం సభ్యులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 3లక్షల 80వేల గొర్రెలను మొదటి విడతగా లబ్ధిదారులకు పంపిణీ చేశామని, 2వ విడత గ్రామాల వారిగా 2017లో ఎంపికైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలో మాదిరిగా గొర్రెలు తీసుకేనే లబ్ధిదారులు అవతవకలకు పాల్పడితే సహించేది లేదని లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. మున్సిపాలిటీల్లో కూడా యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ పథకం అమలు చేయాలని సీఎం కేసీఆర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. యాదవ సొసైటిలు బలోపేతం చేసుకోని పునరుద్దరించుకోవాలని, గొర్రెల లబ్ధిదారులకు వాటి ఆరోగ్యం పెంపకం విషయంపై సంబంధిత నిపుణుల చే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య పశుసంవర్థక శాఖ అధికారి డి. శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు యాదవ సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద పిచ్చిమొక్కల తొలగింపు



**హుజూర్‌నగర్, ఏప్రిల్ 17, మనం న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రంజాన్ పండుగరోజు ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేసే ఈద్గా( ఖబరస్తాన్) వద్ద మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్య పనులు చేపట్టారు. ఈద్గా పరిసరప్రాంతాల్లో పిచ్చిమొక్కలు తొలగించి నెలను సదును చేసి సామూహిక ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ ఆస్మానసీర్, యాసిన్ మహ్మద్, అఖిల్, ఆషు, నాగుల్, యాజాజ్, ఇర్ఫాన్, నయీం, ఖదీర్, మోయిన్‌లు పాల్గొన్నారు.

# జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లెమన్‌వాటర్ పంపిణీ



**హుజూర్‌నగర్, ఏప్రిల్ 17, మనం న్యూస్:** హుజూర్‌నగర్ పట్టణంలోని జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు వేసవి దృష్ట్యా లెమన్ వాటర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ వెంకట్‌రెడ్డి, జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి ప్రారంభించి మాట్లాడుతూ.... పిల్లలకు సేవలందించాలన్న లక్ష్యంతో స్థాపించిన జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ద్వారా విస్తృత సేవకార్యక్రమాలు చేపడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా బాలికలకు లెమన్‌వాటర్ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్, పాఠశాల హెచ్ఎం. లతీఫ్, ట్రస్ట్ సభ్యులు మేరే జ్యోతి, దగ్గుపాటి బాబురావు, సీఆర్పి సైదులు, పాశం నర్సింహరావు, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కంతమహేశ్వరస్వామి వారి వార్షికోత్సవ వేడుకలు



**చింతపల్లి ఏప్రియల్ 17(మనం న్యూస్):** చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలోని శ్రీకంతమహేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గౌడ కులస్తులు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, స్వస్తిపుణ్యావాచనం, దీపారధన, కంతమహేశ్వర, సూరమాంబ దేవీలకు పంచామృతాభిషేకం చేశారు. సుదర్శన సహిత హోమంతో పాటు కళ్యాణోత్సవ కార్యక్రమంఅత్యంత కమనీయంగా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్, పోతగోనిరామస్వామి గౌడ్, ముద్దం రవీందర్ గౌడ్, పి.యాదయ్య గౌడ్, జగదీష్, వెంకటయ్య, గౌడ కులస్థులు అర్చకులుబ్రహ్మశ్రీ వైద్యుల రవీంద్రనాథ్ శర్మ, డేరం రాఘవేందర్ శర్మ, వైద్యుల ప్రవీణ్‌శర్మ, లోక కార్తిక్ శర్మ, సంతోష్ పాల్గొన్నారు.

# యువకుడిని హత్య చేసిన కేసులో..

**(మొదటి పేజీ తరువాయి)** (రెసిడెన్స్ ఆఫ్) జి. అన్నారం గ్రామం, త్రిపురారం మండలం 4) రాజేష్, వయస్సు 30 సంవత్సరాలు, (రెసిడెన్స్ ఆఫ్) జి. అన్నారం గ్రామం, త్రిపురారం మండలం. 5) మణితేజ, వయస్సు 20 సంవత్సరాలు, (రెసిడెన్స్ ఆఫ్) జి. అన్నారం గ్రామం, త్రిపురారం మండలం 6) కోటయ్య, వయస్సు 30 సంవత్సరాలు, (రెసిడెన్స్ ఆఫ్) సత్యనారాయణపురం (వి), త్రిపురారం మండలం 7) సురేష్ రాము, వయస్సు 35 సంవత్సరాలు, (రెసిడెన్స్ ఆఫ్) సత్యనారాయణపురం (వి), త్రిపురారం (ఎం) 8) ఇద్దరు మైనర్లు

ఇట్టి కేసును జిల్లా ఎస్పీ అపూర్వరావు, ఐపీఎస్ పర్యవేక్షణలో, మిర్యాలగూడ డీఎస్పీ పి. వెంకటగిరి , హాలియా సీఐ గాంధీ నాయక్ , నిడమనూరు ఎస్ఐ ఎం. శోభన్ బాబు, త్రిపురారం ఎస్ఐ జి. శోభన్ బాబు లు వారి సిబ్బందితో కలిసి ఛేదించడం జరిగింది. ఇట్టి కేసును తొందరగా చేదించినందుకుగాను జిల్లా యస్.పి అభినందనలు తెలిపారు .

# రాజకీయ నాయకుడిని కాదు....

**(మొదటి పేజీ తరువాయి)** ఇల్లు ఇస్తామని చెప్పినా హామీ మర్చిపోయారని,ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు.ప్రజలందరీని ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.ఈ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, గుట్ట కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, ఆరే యాదగిరి గౌడ్, గుండు నరసింహ గౌడ్, గుడ్ల నరేష్, గుండ్లపల్లి కరణ్ గౌడ్, గుండు జ్యోతి ,ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..

# తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శం

## – 20వ వార్డులో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్ ,ఏప్రిల్17,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు –2వ విడత కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో కౌన్సిలర్ దొంతగాని పద్మశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వృద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వార్డుల వారిగా నిర్వహిస్తున్న కంటివెలుగు శిభిరాల్లో దృష్టిలోపం ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్, పండ్ల హుస్సేన్, బొడ్డు గోవిందరావు, వైద్యసిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## – జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



**హుజూర్‌నగర్,ఏప్రిల్17,మనంన్యూస్:** జానపథ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, మే నెలలో జరిగే 3రోజుల సాంస్కృతిక ఉత్సవాలకు అర్హులైన కళాప్రదర్శనల నిర్వహకులను ఆహ్వానించాలని జానపథకళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జానపథ కళాకారుల జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు సీనియర్ జానపథ, రంగస్థల కళాకారులు పాల్గొని మాట్లాడుతూ.... ప్రభుత్వం అర్హులైన జానపథ రంగస్థల, నాట్య, సాంస్కృతిక కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమ ప్రచార కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల వారిగా కళాకారులను గుర్తించి వారికి అవకాశం కల్పించి ఉపాధి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ, ధూళిపాల రామకృష్ణ, వీరన్న, జొన్నలగడ్డ గోవిందు, జగన్‌మోహన్‌రెడ్డి, కామేశ్వరమ్మ, జయశంకర్, వీరు, డప్పు కళాకారుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధికీ పెద్దపీట: శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి

## ....ఎం.మల్లేపల్లి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు



**చింతపల్లి ఏప్రియల్ 17(మనం న్యూస్):** ఆలయాభివృద్ధికీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం మోద్గుల మల్లేపల్లి గ్రామంలోని శ్రీకుర్మాచల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవ వేడులకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో వారు ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మర్ల ప్రేమలత వెంకటయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ కమిటీ ఛైర్మన్ కంకణా ప్రవీణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వడ్త్యే దేవేందర్ నాయక్, ఎంపీపీ జాన్‌యాదవ్, మాల్ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, మాస భాస్కర్, బాదేపల్లి పులిరాజ్ గౌడ్, కుంభం శ్రీశైలం,ఈరటి మల్లేష్ యాదవ్, ఆలయ ప్రధానా ర్చుకులు బ్రహ్మశ్రీ వైద్యుల రవీంద్రనాథ్ శర్మ, పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా నిత్య పూజలు..

## స్వామివారి నిత్య రాబడి 19,39,335............

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. స్వామివారి సన్నిధిలో బుధవారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవాలతో ముగిసాయి. గర్భాలయంలోని మూల మూర్తులను ప్రతిష్టా అలంకార మూర్తులను అర్చక స్వాముల వేదమంత్ర పఠ ణాలు మంగళ వాయిద్యాలు నడమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి వారు అమ్మవారికి సహస్రనామ పఠణాలతో తులసి అర్చనలు నిర్వహించారు. అష్టభుజ ప్రాకారమంతకంలో విశ్వక్సేనుడికి తొలి పూజతో సుదర్శనరసింహ హోమం నిత్యతిరుకల్యాణములను ఆగమశాస్త్రం రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణా పుష్పార్చన అష్టోత్తర పూజలు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన శ్రీ శ్రీ పర్వత వర్ధినిరామలింగేశ్వర స్వామికి ముఖమండపం లో స్పటిక రామలింగేశ్వరుడికి పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతమంటపాలలో భక్తిశ్రద్ధలతో



స్వామివారిని పూజించారు. స్వామివారి అనుబంధ ఆలయం పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి...... స్వామివారి నిత్య రాబడి 19,39,335 యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 19,39,335 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



**చింతపల్లి ఏప్రియల్ 17(మనం న్యూస్):** చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామశివారు దగ్గర మల్లేపల్లి ను ంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు సోమవారం అదుతు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో కారు బోల్తా పడటం వల్ల ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. ప్రధానంగా మూల మలుపుల వద్ద ప్రమాద సూచికలు, స్పీడ్ బ్రేక్స్‌ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు వారాని మూడు సార్లు చోటు చేసుకుంటున్నాయి. ఆర్‌అండ్‌బీశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది ప్రయాణికులు క్షతగాత్రులవుతున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

## మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**సత్తుపల్లి, ఏప్రిల్ 17(మనం న్యూస్) :** ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు, సోమవారం సాయంత్రం సత్తుపల్లి పట్టణం మసీదు రోడ్ నందు గల జామా మసీదులో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు ఈ నలభై రోజులు చాలా పవిత్ర మాసంగా పెద్ద పండుగల జరుపుకుంటారని, ముందుగా ముస్లిం సోదరీ సోదరీమణులకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట, జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, అశ్వారావుపేట ఇన్ చార్జీ జారె ఆదినారాయణ, ఎం డి కమల్ పాషా, గ్రాండ్ మౌలాలి, తోట



గణేష్, మందపాటి ముత్తారెడ్డి సర్పంచ్ గౌరి గూడెం, దూదిపాల రాంబాబు, మందపాటి రవీంద్రారెడ్డి పద్మజ్యోతి, మలిరెడ్డి మురళి రెడ్డి, నారపోగు వెంకట్, మసీద్ కమిటీ సభ్యులు మసీదు పెద్దలు పలువురు పొంగిలేటి వర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొని డ్రైవర్ మృతి

## మరో డిసిఎం వాహనం చెట్టును ఢీకొని డ్రైవర్ మృతి

**సత్తుపల్లి, ఏప్రిల్ 17(మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణ పరిధిలోని సోమవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో వైకుంఠధామ సమీపంలోని రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలు, లారీ డ్రైవర్ మృతి చెందగా మరో లారీకి చెందిన డ్రైవర్ క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఏపి16టిఎస్ 7905 నెంబర్ గల లారీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు, అశ్వారావుపేట నుంచి ఖమ్మం వైపు వెళుతుండగా సత్తుపల్లి వైకుంఠధామం వద్ద టిఎస్16టిఇ 5253 నెంబర్ గల లారీ ఖమ్మం వైపు నుండి అశ్వారావుపేట వైపు వెళుతుండగా వైకుంఠధామం వద్ద రెండు లారీలు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ఓ లారీ డ్రైవర్ మృతి చెందగ మరొక లారీ డ్రైవర్ క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు,

**మరో డిసిఎం వాహనం చెట్టును ఢీకొనటంతో డ్రైవర్ మృతి**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని సోమవారం తెల్లవారుజామున 5.గంటల సమయంలో పెద్ద వంతెన వద్ద అశ్వారావుపేట నుంచి ఖమ్మం వైపు వెళుతున్న డీసీఎం వాహనం చెట్టును బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే డీసీఎం లారీ డ్రైవర్ జి నరేష్ 32 మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. టిఎస్ 21 టి 6333 చెందిన డీసీఎం వాహనం అశ్వారావుపేట వైపు నుంచి ఖమ్మం వైపు జామాయిల్ కర్ర లు లోడుతో వెళుతుండగా బలంగా చెట్టు ఢీకొని డ్రైవర్ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి లో చోటుచేసుకుంది, ఈ రెండు సంఘటనలపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, ఇద్దరు లారీ డ్రైవర్ల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఈ రెండు సంఘటనలు పట్టణ శివారులో పెద్దవంతన కి అటువైపు ఒక ప్రమాదం ఇటువైపు ఒక ప్రమాదం జరగడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడి, స్థానిక పోలీసులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్యను నివారింపజేశారు...



# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఏప్రిల్ 17,(మనం న్యూస్):** రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నకిరేకల్ పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన దావత్- ఏ- ఇఫ్తార్ విందులో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు ఐక్యతకు చిహ్నం ఇఫ్తార్ అన్నారు ఉపవాసాలతో పేదల ఆకలి బాధలు తెలిపిన మహమ్మద్ ప్రవక్త చూపిన దారిలో మంచి పనులు చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు కులాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నారని దసరా సందర్భంగా చీరల పంపిణీ, క్రిస్మస్ సందర్భంగా కానుకలు , రంజాన్ కు తోఫా అందిస్తున్నారని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉంటున్న ముస్లింలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

# ఫోన్ ఛార్జింగ్ పెడుతూ ఒడిస్సా వ్యక్తి మృతి



**మాడుగులపల్లి ఏప్రిల్ 17 ( మనం న్యూస్) :** మాడుగులపల్లి మండలం గండ్ర వారి గూడెం గ్రామంలో విద్యుత్ షాక్ తో ఒడిస్సా మృతి చెందాడు. ఒడిస్సా కు చెందిన ముకుంద భాగ్ వయసు ( 35 ) కులం ఆదివాసి కుటుంబంతో వలస వచ్చి గ్రామంలోని ఇటుక బటిలో కూలీగా చేరాడు. ముకుంద బాగ్ సోమవారం తెల్లవారుజామున ఐదు గంటలకు సెల్ ఫోన్ కు ఛార్జింగ్ పెడుతుండగా చార్జింగ్ కేబుల్ షార్ట్ సర్క్యులేషన్ అవి అతని చేతితో కేబుల్ పట్టుకొని తీసుకుండగా కరెంటు షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు . మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు మాడుగులపల్లి ఎస్సై కైగురి నరేష్ తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17(మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 51 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 33 లక్షల 47 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు , తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలిసి లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు. కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు